క్లుప్తంగా

రోడ్డు పనులు ప్రారంభం

కురవి: మండల కేంద్రం శివారు లింగ్యాతండా జీపీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బీఆర్‌ఎస్‌ జిల్లా అధికార ప్రతినిధి బజ్జూరి పిచ్చిరెడ్డి గురువారం ప్రారంభించారు. సర్పంచ్‌ బాదావత్‌ రవి, నాయకులు లక్ష్మణ్‌, ఉప సర్పంచ్‌ ప్రసాద్‌, రపేల, బాదావత్‌ రామకృష్ణ, విజయ్‌, సునీల్‌, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్పీల వేతనం పెంపుపై హర్షం



మహబూబాబాద్‌: ఆర్పీల వేతనం రూ.4,000 నుంచి రూ.6,000కు పెంచినందున ఆర్పీల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం సీఎం కేసీఆర్‌ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బానోత్‌ శంకర్‌నాయక్‌ మాట్లాడుతూ.. అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్‌ న్యాయం చేశారన్నారు. ఆర్పీలు జహేరా, మంజుల, శ్రీలక్ష్మి, ఉమ, వసంత, స్రవంతి, రాజేశ్వరి, పద్మ పాల్గొన్నారు.

మిషన్‌ బహూకరణ



మహబూబాబాద్‌ అర్బన్‌: మానుకోట ప్రభుత్వ బాలికల జూనియర్‌ కళాశాలకు బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు కీర్తిశేషులు బొడ్డుపల్లి రాములు, వెంకన్న జ్ఞాపకార్థం రూ.20వేల విలువైన వెండింగ్‌ మిషన్‌ను గురువారం కళాశాల ప్రిన్సిపాల్‌ పాక్కుల సదానందంకు అందజేశారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి కుటుంబ సభ్యులు కొమరమ్మ, మా అసోసియేషన్‌ అధ్యక్షుడు కమలానగర్‌ లయన్స్‌ క్లబ్‌ గ్రేటర్‌ హైదరాబాద్‌ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం రజిత, శ్రీనివాస్‌ మాధురి, రమేష్‌ సునీత, మధుబాబు హైమ, చొప్పరి శ్రీనివాస్‌, పిల్లి శ్రావణ్‌, రవి పాల్గొన్నారు.

‘బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం’

నర్సింహులపేట: రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు లునావత్‌ నెహ్రూ నాయక్‌ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఏర్పడితే పేదరికం పోతుందని అనుకున్నామని, ప్రస్తుతం కేసీఆర్‌ కుటుంబానికే అన్ని ఉద్యోగాలు వచ్చి వారు అభివృద్ధి దిశలో నడుస్తున్నారని అన్నారు. డోర్నకల్‌ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

‘దళితబంధు’ ఇవ్వాలని ఆందోళన



బయ్యారం: దళితబంధు పథకాన్ని తమకు వర్తింపచేయాలని కోరుతూ మండలంలోని బాలాజీపేటకు చెందిన దళితులు గురువారం బయ్యారంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్‌–ఇల్లందు రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఎమ్మెల్యే హరిప్రియ, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో ఎస్సై ఉపేందర్‌ ఆందోళన ప్రాంతానికి చేరుకొని వారిని శాంతింపచేశారు. ఆందోళనకారులకు కాంగ్రెస్‌ పార్టీ నాయకులు మద్దతు పలికారు. కార్యక్రమంలో రామన్న, సురేష్‌, ఉప్పమ్మ, ఎల్లమ్మ, నాగయ్య, వీరన్న, స్వరూప పాల్గొన్నారు.

ఢిల్లీ వెళ్లిన ప్రజా ప్రతినిధులు, అధికారులు



గంగారం: ఢిల్లీలో నిర్వహించే నీతి అయోగ్‌ సమావేశానికి మండలం నుంచి ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు ఆధ్వర్యంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, సర్పంచ్‌లు వెంకటలక్ష్మి, మహేందర్‌, చింత సారక్క బక్కయ్య, ఇస్లావత్‌ బాలకృష్ణ, ఈసం కాంతరావు, గంగారం ఎంపీడీఓ అపర్ణ తదితరులు వెళ్లారు.

క్షీరాభిషేకం

నెల్లికుదురు: రామన్నగూడెం నుంచి నెల్లికుదురు వరకు చెరువు కట్టపై రూ.2.25కోట్లతో బీటీ రోడ్డు మంజూరు చేసిన కేసీఆర్‌, ఎమ్మెల్యే శంకర్‌ నాయక్‌ల చిత్రపటాలకు గురువారం క్షీరాభిషేకం నిర్వహించినట్లు సొసైటీ చైర్మన్‌ కాసం లక్ష్మి చంద్రశేఖరరెడ్డి తెలిపారు. సర్పంచ్‌ కాసమల్ల పద్మ, ఎంపీటీసీ సుమలత, మురళి, వెంకటేశ్వరరెడ్డి, రమేష్‌, అంజయ్య, శోభన్‌బాబు, వెంకన్న, బ్రహ్మం, వీరయ్య పాల్గొన్నారు.

సమానత్వంతో జీవించాలి



మహబూబాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు



డోర్నకల్‌: ప్రవక్త బోధన వివరిస్తున్న మతగురువు



కేసముద్రం: ఇనుగుర్తిలో..

మహబూబాబాద్‌ రూరల్‌ : మహమ్మద్‌ ప్రవక్త జన్మదినోత్సవం (మీలాద్‌ ఉన్‌ నబీ)ను పురస్కరించుకుని మహబూబాబాద్‌ పట్టణ అహ్లె సున్నతువల్‌ జమాత్‌ కమిటీ ఆధ్వర్యంలో నూర్‌ మసీదు నుంచి గురువారం ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌసియా మసీదు ప్రవచకులు మౌలానా సయీద్‌ అహ్మద్‌ రిజ్వి మాట్లాడుతూ ప్రవక్త సందేశాలు మానవాళికి అవసరమన్నారు. మానవులందరు కులమతాలకతీతంగా సోదర భావంతో కలిసి మెలసి జీవనం గడపాలని ప్రవక్త బోధించారని వివరించారు. ర్యాలీలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ ఎండీ.ఫరీద్‌, ఆసిఫ్‌ అలీ ఫకీర్‌, ఎండీ.హారుణ్‌, ఆసద్‌ అలీ ఖాన్‌, డాక్టర్‌ ఖాలిద్‌ పాషా, ఖలీల్‌, ఇమ్రాన్‌, రహమాన్‌ పాల్గొన్నారు. మదర్సా గరీబ్‌ నవాజ్‌ వరకు ర్యాలీ జరిపారు. ప్రవక్త జననం గొప్ప ఆవిర్భావమని ముస్లిం మత పెద్ద షేక్‌ యూసుఫ్‌ అన్నారు. మహబూబాబాద్‌ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు గ్రామంలో మిలాద్‌ ఉన్‌ నబీ, ప్రవక్త జయంతి వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం మసీదు వద్ద సామూహిక ప్రార్థనలు నిర్వహించి గ్రామంలో ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టారు. దర్గా వద్ద పానీయాలు సేమియాలు స్వీట్లు పంచిపెట్టారు. షేక్‌ యూసుఫ్‌, షేక్‌ మస్తాన్‌, షేక్‌ లతీఫ్‌, షేక్‌ ఖాదర్‌ బాబా, షేక్‌ పాషా, షేక్‌ జానీ, షేక్‌ ఖాజా, షేక్‌ జావిద్‌, షేక్‌ షరీఫ్‌, షేక్‌ రహీం, ఎస్‌.డీ.సత్తార్‌, షేక్‌ ఇమ్రాన్‌ పాల్గొన్నారు.

ఘనంగా మిలాద్‌ ఉన్‌ నబీ వేడుకలు

డోర్నకల్‌: ఉస్మానియా మసీదులో బుధవారం అర్ధరాత్రి మహ్మద్‌ ప్రవక్త జయంతిని పురస్కరించుకని మిలాద్‌ ఉన్‌ నబీ వేడుకలను నిర్వహించారు. విజయవాడకు చెందిన జానీమియా యాకూబ్‌ మియా మదర్సా స్కూల్‌ మతగురువు అల్లమా మౌలానా హఫీజ్‌ ముఫ్తీ మహ్మద్‌ మోయినుద్దీన్‌ మహ్మద్‌ ప్రవక్త బోధనలను వివరించారు. ముస్లింలు మసీదులో జాగరణ చేశారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో గురువారం మిలాద్‌ ఉన్‌ నబీ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హుస్సేన్‌, ఎండీ.నబీసాహెబ్‌, సదర్‌, రహీం, ఇమామ్‌, యాకుబ్‌పాషా, మహబుబ్‌ తదితరులు పాల్గొన్నారు.

నవయుగ కవితా చక్రవర్తి గుర్రం జాషువా



నివాళులర్పిస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్‌: జాషువా కవిత్వమే జీవితంగా మలిచి నవయుగ కవితా చక్రవర్తిగా కీర్తిపొందారిన కేవీపీఎస్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గుర్రం జాషువా జీవిత సాఫల్య అవార్డు గ్రహీత అక్షరం ప్రభాకర్‌ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీపార్క్‌లో గుర్రం జాషువా జయంతిని కేవీపీఎస్‌ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాకవిగా గుర్రం జాషువా గౌరవం కులానికా లేక కలానికా అని ప్రశ్నించారన్నారు. మందుల మహేందర్‌ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అలువాల ఆనంద్‌, బిర్రు కిరణ్‌కుమార్‌, నాగెల్లి సురేష్‌, ఏర్పుగొండ నరసింహారావు, మచ్చ వెంకన్న, కొమ్ము శ్రీనివాస్‌, చేపూరి గణేష్‌, ప్రశాంత్‌, ఖాదర్‌బాబా, కొత్తపల్లి రాజు, రాములు, ఉపాధ్యాయుడు కందగట్ల వెంకన్న పాల్గొన్నారు.

హామీలన్నీ అమలు చేస్తా..

● బానోత్‌ శంకర్‌నాయక్‌



ప్రొసిడింగ్‌పత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే

మహబూబాబాద్‌: ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తానని ఎమ్మెల్యే బానోత్‌ శంకర్‌నాయక్‌ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం కేసముద్రం మండల పెనుగొండలో ముస్లింల ఖబరిస్తాన్‌ ప్రహరీ నిర్మాణానికి తన సీడీఎఫ్‌ నిధుల నుంచి రూ.5లక్షలు మంజూరు చేసి ప్రొసిడింగ్‌ పత్రాన్ని అందచేశారు. దీంతోపాటు మానుకోట మున్సిపల్‌ పరిధిలోని గిరిప్రసాద్‌ నగర్‌ కాలనీ సీసీ రోడ్డుకు నిధుల మంజూరు పత్రాలు అందజేశారు.

భగత్‌సింగ్‌ ఆలోచనలు ఆచరణీయం



మహబూబాబాద్‌ అర్బన్‌ : నివాళులర్పిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



నివాళులర్పిస్తున్న స్థానికులు

నెహ్రూసెంటర్‌: సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజలను నిరంతరం చైతన్యపర్చిన భగత్‌సింగ్‌ ఆలోచన విధానం నేటికీ అనుసరణీయమని భగత్‌సింగ్‌ స్టడీ సర్కిల్‌ అధ్యక్షుడు కళ్లెం వీరారెడ్డి అన్నారు. గురువారం భగత్‌సింగ్‌ జయంతి సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్‌ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ విముక్తి, సమసమాజ స్థాపన, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ వీరుడు భగత్‌సింగ్‌ అని కొనియాడారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్‌ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్‌, కోశాధికారి ఉప్పలయ్య, సోమ గోవర్ధన్‌, తండా సదానందం, సోమ సైదులురెడ్డి, సామ సత్యం, ఆర్‌.శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌, మల్లారెడ్డి, హనుమంతు, వీరన్న, వీరునాయక్‌, వైద్యులు వెంకట్రాములు, రవీందర్‌, రాంరెడ్డి పాల్గొన్నారు.

భగత్‌ సింగ్‌ స్ఫూర్తితో ఉద్యమించాలి

మహబూబాబాద్‌ అర్బన్‌ : నేటి యువత భగత్‌ సింగ్‌ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి కేలోతు సాయికుమార్‌ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని భారత విద్యార్థి ఫెడరేషన్‌ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వివేకనంద సెంటర్‌లో భగత్‌ సింగ్‌ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయికుమార్‌ మాట్లాడుతూ.. బ్రిటిష్‌ ప్రభుత్వాన్ని గడగడలాడించిన షహీద్‌ భగత్‌ సింగ్‌ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలన్నారు. భగత్‌ సింగ్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్‌ కార్యదర్శి సూర్య ప్రకాష్‌, జిల్లా సహాయ కార్యదర్శి సింహాద్రి, మహేశ్వరి, శ్రావ్య, శ్రావణి, పూజిత, లిఖిత పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘననివాళి

డోర్నకల్‌: స్థానిక రైల్వే రామాలయం వీధిలోని భగత్‌సింగ్‌ విగ్రహం వద్ద గురువారం భగత్‌సింగ్‌ జయంతిని స్థానికులు ఘనంగా నిర్వహించారు. మెయిన్‌ రోడ్డుకు చెందిన కాలా సునీల్‌కుమార్‌జైన్‌ భగత్‌సింగ్‌ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నంద్యానాయక్‌, తారాచంద్‌, రాజీలాల్‌ పాల్గొన్నారు.

వినాయకుడికి ఘనంగా వీడ్కోలు



ఊరేగింపు నిర్వహిస్తున్న ట్రస్టు సభ్యులు



గార్ల: విగ్రహాలను తీసుకెళ్తున్న భక్తులు



గూడూరు చెంద్రుగూడెంలో..



మరిపెడ పూజల్లో పాల్గొన్న సత్తిరెడ్డి

మహబూబాబాద్‌ రూరల్‌: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీ మహాలక్ష్మి గణపతి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కొలువు దీరిన ‘గోమయ గణపతి’ని గురువారం భక్తి శ్రద్ధలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించి, మున్నేరువాగులో నిమజ్జనం చేశారు. ట్రస్టు సభ్యులు శ్రీరంగం రాధిక, ఎస్‌వీ నాగేశ్వర్‌రావు, సోమ రజిత, శ్రీనివాస్‌, సోమ విశ్వనాథం, శ్రీరంగం రాజేశ్వరి, రామారావు, సోమ సింధు, రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సంప్రదాయ దుస్తులు ధరించి పిల్లలు,పెద్దలు ఊరేగింపులో పాల్గొన్నారు. జానీ బృందం సన్నాయి వాయిద్యాలతో, బ్యాండు వాయిద్యాలతో భక్తి పాటలు ఆలపిస్తూ ప్రధాన వీధుల్లో గోమయ గణపతిని ఊరేగింపు నిర్వహించారు. పర్యావరణ హితం కోరి గోమయ గణపతిని ఏర్పాటు చేసి గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. మున్సిపల్‌ ఫ్లోర్‌ లీడర్‌ చిట్యాల జనార్దన్‌ పాల్గొన్నారు.

పాకాల ఏటిలో నిమజ్జనం

గార్ల: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు గణపతి విగ్రహాలను గురువారం పాకాల ఏటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా గార్ల మేజర్‌ గ్రామ పంచాయతీ సర్పంచ్‌ అజ్మీరా బన్సీలాల్‌ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పాకాల ఏటి వద్ద బారికేడ్లు, లైటింగ్‌ ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గార్ల, బయ్యారం సీఐ బాబూరావు, ఎస్సై బానోత్‌ వెంకన్నలు బందోబస్త్‌ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ స్వాతిబిందు, ఎంపీడీఓ రవీంద్రరావు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌ పాల్గొన్నారు.

గూడూరు: నవరాత్రులు పూజలందుకున్న గణపతి విగ్రహాలను గురువారం శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. గూడూరులోని చెంద్రుగూడెం, పొనుగోడు, గాజులగట్టు గ్రామాల్లో ఊరేగింపులతో విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

డోర్నకల్‌: పాతడోర్నకల్‌, యాదవనగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను గురువారం పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు.

మరిపెడ: మండలంలోని ఆర్‌ఎస్‌ నగర్‌లోని వినాయకుడి మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ దాత కమిటీ సభ్యులు రేసు సత్తిరెడ్డి, ఉల్లి శ్రీనివాస్‌, కరుణాకర్‌, విష్ణువర్ధన్‌, వెంకన్న, కరుణాకర్‌, యాదగిరి, రాంబాబు, వెంకన్న, నిరంజన్‌రెడ్డి, రవికుమార్‌, సత్యనారాయణ పాల్గొన్నారు.

అలరింపజేసిన సాంస్కృతిక కార్యక్రమాలు

మరిపెడ రూరల్‌: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మరిపెడ మండలం కేంద్రంలోని ఆర్‌ఎస్‌ నగర్‌లోని వినాయకుడి మండపం వద్ద గురువారం నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశాయి. విద్యార్థులు పలు వేషధారణల్లోపాటు, క్లాసికల్‌ డ్యాన్సులు, జానపద నృత్యాలు చేశారు. అనంతరం ఆర్‌ఎస్‌ నగర్‌ గణేష్‌ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతోపాటు షీల్డ్‌లను అందజేశారు.

‘మధ్యాహ్న’ కార్మికుల వేతనాలు చెల్లించాలి



డోర్నకల్‌: మాట్లాడుతున్న మల్లేశం

మహబూబాబాద్‌: మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్‌ డిమాండ్‌ చేశారు. తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట గురువారం కార్మికులు సమ్మె చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్‌ అసెంబ్లీ సాక్షిగా మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.2,000పెంచినట్లు ప్రకటించి అమలు చేయలేదన్నారు. నాగన్న, మల్లయ్య, రాధిక, యాకమ్మ, రాణి, సుగుణమ్మ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

డోర్నకల్‌: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం డిమాండ్‌ చేశారు. స్థానిక గాంధీసెంటర్‌లో మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌ చేస్తూ సమ్మె ప్రారంభించారు. సమ్మెకు మద్దతు తెలిపిన మల్లేశం మాట్లాడారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, లక్ష్మి, దేవిక, దుర్గ మైబి, నాగమ్మ, సరోజ, నాగుల్‌ మీరా, భూలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు

గార్ల: మధ్యాహ్నభోజన పథకం నిర్వహణను అక్షయపాత్ర స్వచ్ఛంద సంస్థకు ఇవ్వొద్దని గురువారం ఎంఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్నభోజన వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్‌ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో మల్లేశ్వరి, రేణుక, అలివేలు, రమ, పద్మ, ముత్తమ్మ, కలమ్మ, విమల, భారతమ్మ, సావిత్రమ్మ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన కందాల అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా గురువారం మృతురాలి భర్త వెంకటయ్యకు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్‌ షేక్‌ అబ్దుల్‌ రూ.2వేలు అందించారు. వార్డుసభ్యుడు తుంపిళ్ల వెంకన్న 50కేజీల బియ్యం, ప్రముఖ వ్యాపారి చిల్లంచర్ల సతీష్‌ 60 కేజీల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో రామడుగు ధర్మాచారి, కముటం స్వామి, బొల్లోజు రామ్మోహనాచారి, కత్తెరశాల శ్రీనివాస్‌, ఉల్లి వెంకటేశ్వర్లు, దామోదర్‌ పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్‌: బాధిత కుటుంబాలకు బీజేపీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మాటేడులో బీజేపీ నాయకుడు చెన్నబోయిన రాజు తల్లి మంగమ్మ మృతి చెందగా బుధవారం పరామర్శించి, రూ.10వేల అందించారు. బొచ్చు సురేష్‌, సత్తయ్య, సురేష్‌, యాకన్న, కుమార్‌ పాల్గొన్నారు.

స్నేహితుడికి చేయూత



సాయం అందజేస్తున్న మిత్రులు

తొర్రూరు రూరల్‌: స్నేహితుడి కుమారుడు వాగులో పడి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి గుర్తూరు హైస్కూల్‌ 1982 బ్యాచ్‌ ఎస్సెస్సీ పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. బుధవారం మండలంలోని గుర్తూరులో మృతుడి తండ్రి పిల్లి భిక్షపతికి ఆర్థిక సాయం, బియ్యం అందించారు. కార్యక్రమంలో ప్రతికంఠం దేవేందర్‌రాజు, కల్లెడ వెంకటేశ్వర్లు, నర్సింహరెడ్డి, అంజయ్య, విజయ్‌, ఉమారాణి, శ్రీమతి, యశోద, వాణి పాల్గొన్నారు.

మరిపెడకు తరలిన బీఆర్‌ఎస్‌ శ్రేణులు



బీఆర్‌ఎస్‌ ర్యాలీని ప్రారంభిస్తున్న నున్నా రమణ

డోర్నకల్‌/కురవి/ మరిపెడ రూరల్‌: మరిపెడలో నిర్వహించిన మంత్రి హరీష్‌రావు సభకు గురువారం డోర్నకల్‌, కురవి, సీరోలు, వీరారం, ఎలమంచిలితండ, నీలికుర్తి, ఆనెపురం తదితర గ్రామాలనుంచి బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నాయకులు నున్నా రమణ, మున్సిపల్‌ చైర్మన్‌ వాంకుడోత్‌ వీరన్న, వైస్‌ చైర్మన్‌ కేశబోయిన కోటిలింగం, ఎంపీపీ బాలునాయక్‌, మానుకోట మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్‌ బజ్జూరి ఉమ, ఎంపీపీ పద్మావతి రవినాయక్‌, తోట లాలయ్య, వెంకటరెడ్డి, గుడిబోయిన రాంచంద్రయ్య, రమేష్‌ తదితరులు సభకు తరలివెళ్లారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



పార్టీలోకి ఆహ్వానిస్తున్న సుధాకర్‌రావు

పెద్దవంగర: కార్యకర్తలే బీఆర్‌ఎస్‌ పార్టీకి బలమని తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్‌ డాక్టర్‌ ఎన్‌.సుధాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని వడ్డెకొత్తపల్లికి చెందిన కాంగ్రెస్‌ మైనార్టీ సెల్‌ నాయకులు సుధాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌చార్జ్‌ ఎర్రబెల్లి గోపాల్‌రావు, నాయకులు ముత్తినేని శ్రీనివాస్‌రావు, మల్లికార్జున్‌ చారి, ఉప సర్పంచ్‌ శ్రీనివాస్‌, వెంకన్న, కుమారస్వామి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కందునూరి కొమురయ్య వర్ధంతి

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో వాలీబాల్‌ కోచ్‌ కందునూరి కొమురయ్య వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్‌ దార్ల రామ్మూర్తి, కేసముద్రం పీఏసీఎస్‌ చైర్మన్‌ దికొండ వెంకన్న మాట్లాడారు. కొమురయ్య సార్‌ వాలీబాల్‌ క్రీడలో ఎంతోమందికి ప్రోత్సాహన్ని అందించారని గుర్తు చేశారు. అనంతరం కొమురయ్య విగ్రహనికి, ఆయన శిష్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీఎస్‌ఎస్‌లో కొమురయ్య చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కన్నా సాంబయ్య, కందునూరి వెంకటేశ్వర్లు, భిక్షం, దేవేందర్‌, వెంకటేశ్వర్లు, చంద్రయ్య, మహేందర్‌ రెడ్డి, హరిచంద్‌, శ్రీనివాస్‌, శ్రీరాములు, కుమార్‌, నాగయ్య, శ్రీను, మహేందర్‌, రాజేందర్‌, మల్లారెడ్డి, పీఈటీ కొమ్ము రాజేందర్‌ పాల్గొన్నారు.


గుంత పూడ్చివేత



గుంతను పూడుస్తున్న సేవా సమితి సభ్యులు

గంగారం : కాటినాగర్‌, మర్రిగూడెం వెళ్లే రహదారిపై కాటినగర్‌ మూల వద్ద గుంత ఏర్పడి ప్రమాదాలకు కారణంగా మారింది. సమస్యను గుర్తించిన కోదండరామ సేవా సమితి సభ్యులు గుంతను కాంక్రిట్‌తో పూడ్చివేశారు. కార్యక్రమంలో సేవా సమితి డైరెక్టర్‌ రాంచందర్‌, సభ్యులు శశికుమార్‌, మధుచందర్‌, సంజీవరావు, పవన్‌ కల్యాణ్‌, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ పార్టీలో నియామకాలు



మహేందర్‌రెడ్డి

కేసముద్రం: జిల్లా కాంగ్రెస్‌ పార్టీ ఉపాధ్యక్షుడిగా కేసముద్రం మండలం అమీనాపురానికి చెందిన అంబటి మహేందర్‌రెడ్డిని నియమించినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అంబటి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తనకు పదవి బాధ్యతలను అప్పగించిన జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డికి, సహకరించిన పీసీసీ వైస్‌ ప్రెసిడెంట్‌ వేం నరేందర్‌ రెడ్డి, డాక్టర్‌ మురళీనాయక్‌, జిల్లా యూత్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌ గెలుపునకు కృషి చేయాలి

గూడూరు: కాంగ్రెస్‌ అభ్యర్థి గెలుపునకు గ్రామ పార్టీ నాయకులే కీలకమని మండల కాంగ్రెస్‌ అధ్యక్షుడు నూనావత్‌ రమేష్‌నాయక్‌, బ్లాక్‌ కాంగ్రెస్‌ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలో గురువారం గూడూరు పట్టణ అధ్యక్షుడిగా రాసమల్ల యాకయ్యకు నియామక పత్రం అందించారు. నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, యాకూపాష, చంటి స్వామి, ఉప సర్పంచ్‌ సంపత్‌, ఎలమందల శ్రీనివాస్‌, రసూల్‌, రాములు, తంగెళ్లపెల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



ప్రవీణ్‌

తొర్రూరు: యూత్‌ కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడిగా మండలంలోని పోలెపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్‌ నియమితులయ్యారు. ఈ మేరకు యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు కె.అయ్యప్పరెడ్డి నియామక పత్రాన్ని అందించారు. నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపిక



సాగర్‌ గౌడ్‌

నెల్లికుదురు: ఎన్‌ఎస్‌యూఐ నెల్లికుదురు మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల సాగర్‌గౌడ్‌ ఎంపికయ్యాడు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన ఎన్‌ఎస్‌ఐయూ రాష్ట్ర ఇన్‌చార్జ్‌ అక్షయ్‌ లర్క, రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్‌, కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ముక్తార్‌పాషా ఆశయాలను కొనసాగిద్దాం



సభలో మాట్లాడుతున్న సీతారామయ్య

నెహ్రూసెంటర్‌: కార్మిక వర్గాలు, పీడిత ప్రజల విముక్తి సాధనే లక్ష్యంగా విప్లవ ఉద్యమాలు నిర్మించిన ముక్తార్‌పాషా ఆశయాలను కొనసాగించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సీతారామయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ముక్తార్‌ వర్థంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కె మదార్‌, ఏపూరి వీరభద్రం, నాగేశ్వర్‌రావు, బాలమల్లు, శ్రీను, ఉప్పలయ్య, నాగరాజు, సోమయ్య, గుజ్జు దేవేందర్‌, చైతన్య, అర్జున్‌, హైమా, మౌనిక, అరుణ, శారద, విజయ్‌ పాల్గొన్నారు.

గుర్తు తెలియని యాచకుడి మృతి



యాచకుడి మృతదేహం

తొర్రూరు: గుర్తు తెలియని యాచకుడు గురువారం పట్టణంలో మృతి చెందినట్లు ఎస్సై జగదీష్‌ తెలిపారు. మండలంలో భిక్షాటన చేస్తూ తిరిగే సుమారు వృద్ధుడు(60) రామకృష్ణ థియేటర్‌ సమీపంలో పడి ఉండగా.. స్థానికులు పోలీసులకు సమాచారం అందింఆచరు. వైద్యులను పిలిచి పరీక్షించగా మృతి చెందినట్లు నిర్ధారించారు. వివరాలకు 87126 56984 ఫోన్‌ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మండలం కేంద్రంలో..

దంతాలపల్లి: మండలం కేంద్రంలోని వేములపల్లి పాలేరువాగులో గురువారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.